'పది' పరీక్షలు ప్రారంభం

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న గద్వాల కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల టౌన్, మార్చి 21 : జిల్లాలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. తొలి రోజు జిల్లావ్యాప్తంగా 40 పరీక్షా కేంద్రాల్లో 7,653 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 7,625మంది హాజరైనట్లు అధికారులు వెల్లడించారు. 38 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. సీసీ నిఘాలో పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.

కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్..

జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం కలెక్టర్ బీఎం సంతోష్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

99.83% విద్యార్థుల హాజరు

పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 21 : వనపర్తి జిల్లా వ్యాప్తంగా 36కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8:30 గంటలకు విద్యార్థులను హాల్‌లోకి అనుమతించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 6,849 రెగ్యూలర్ విద్యార్థులు, నలుగురు ప్రైవేట్ విద్యార్థులకు గానూ 6,838 మంది హాజరవ్వగా, 11మంది గైర్హాజరైనట్లు డీఈవో అబ్దుల్‌ఘని తెలిపారు. విద్యార్థులను తనిఖీ చేసి హాల్‌లోకి పంపారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను సందర్శించారు. కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్త్, ప్రాథమిక, తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, గురురాజు తదితరులు ఉన్నారు.

కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ..

వనపర్తి టౌన్, మార్చి 21 : పదోవ తరగతి పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలించారు. సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నాయకుల అరెస్ట్

మల్దకల్, మార్చి 21 : బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదని పీడీఎస్‌యూ నాయకులు శుక్రవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టారు. చలో హైదరాబాద్‌కు వెళ్తున్న పీడీఎస్‌యూ నాయకులు చాంద్‌పాషా, తిరుమల్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో విద్యారంగం కుంటుపడిందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

అడుగంటుతున్న ఆర్డీఎస్

అయిజ, మార్చి 21 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్ట అడుగంటుతున్నది. ఎగువ నుంచి ఇన్‌ఫ్లో నిలిచిపోవడం, ప్రధానకాల్వకు స్వల్పంగా నీటి విడుదల చేస్తుండటంతో ఆనకట్టలో రోజురోజుకూ నీటి నిల్వ తగ్గిపోతున్నది. ఆర్డీఎస్‌లో నీటి నిల్వలు పడిపోతుండటంతో జోగుళాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టులో సాగు చేసిన పంటలకు సాగునీరు అందడంలేదు. శుక్రవారం ఆర్డీఎస్ ఆనకట్టలో 3.3అడుగుల నీటి నిల్వ ఉండగా, ప్రధానకాల్వకు 159 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. విడుదల చేసిన నీళ్లను కర్ణాటకలోని రైతులు పారించుకుంటున్నారు. ఆదివారం వరకు ఆర్డీఎస్ ఆనకట్ట ఒట్టిపోయే అవకాశం ఉన్నది.

తప్పిన పెను ప్రమాదం

మల్దకల్, మార్చి 21 : మండలంలోని వీరలాపురం శివారులో గల వ్యవసాయ పొలంలో చెట్ల కొమ్మల మధ్య ఉన్న విద్యుత్‌తీగలు రెండు తగులుకోవడంతో మంటలు ఏర్పడ్డాయి. దీంతో భూమిపై నిప్పులు పడి ఎండుగడ్డి అంటుకొని మంటలు చెలరేగాయి. గమనించిన రైతులు వెంటనే మల్లెందొడ్డి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఫోన్ చేసి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఆనంతరం నీటితో మంటలను ఆర్పేశారు.

ఒక వేళ మంటలు చెలరేగి ఉంటే 50ఎకరాల్లో సాగు చేస్తున్న మొక్క జొన్న పంట మొత్తం కాలి బూడిదై ఉండేదని రైతులు తెలిపారు. అధికారులు స్పందించి వైర్ల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను కొట్టివేయాలని కోరుతున్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.327 of 2024
Between
PAVAN MITRA CHITS (P) LTD., BR. MAHABUBNAGAR through Manager & Authorised signatory Sri M.Naresh Kumar S/o Chandra Shekar Reddy, aged 45 years, R/o Mahabubnagar.
... Disputant / Claimant
And
1. D. Usha Rani, W/o D. Yedukondalu, aged 59 years, Occ: House hold, R/o H.No.1-7-33, APHB Colony, Gadwal toan and District - 509 125.
2. D. Eshwaraiah, S/o Anjilaiah, aged 50 years, Occ: Teacher / HM at ZP High School, Komshetpally Vg. Gandeed Mdl, Mahabubnagar Dist. R/o H.No.4-43, Mohammadabad Vg. & Mdl, Mahabubnagar Dist.
3. D. Vaimala, W/o Shyam Sunder, aged 40 years, Occ: Sr. Asst. O/o D.E. Electrical at Gadwal town and Dist., R/o H.No.1-4-184, Bayamma Thota, Mahabubnagar Town and Dist.,
4. P. Narsimha Chowdary S/o Radhakrishna Murthy, aged 56 years, Occ: Conductor No. 280850, RTC Bus Depot, Mahabubnagar town, R/o H.No.3-83, Jai Nagar of Dhanwada Vg. & Mdl, Narayanepet. **...Opponents 1 to 4**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **29-03-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

"By the order of the Arbitrator"
Mahabubnagar

S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 21 : జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ కులవృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ కింద ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి శిక్షణ ఇచ్చిన సింక్రోస్ సర్వ్ ఏజెన్సీకి కలెక్టర్ అభినందనలు తెలిపారు. శిక్షణ తీసుకున్న వారంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో, పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ అప్లికేషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ధ్రువపత్రాలు అందుకున్న వారిలో 37 మంది కుమ్మరి చేతి వృత్తుల వారు, 33 మంది శిల్పి శిక్షణ పొందిన వారు, మరికొందరు ఇతర చేతివృత్తుల్లో శిక్షణ పొందిన వారు ఉన్నారన్నారు. అనంతరం ఎంఎస్ఎంఈ ఏడీ శివరాంప్రసాద్ కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ యాదయ్యను సన్మానించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం జ్యోతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, పరిశ్రమల శాఖ అధికారి నాగేశ్, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే, అసిస్టెంట్ ఎల్‌డీఎం సాయి, అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

దివ్యాంగుడికి గుర్తింపుకార్డు ఉండాలి..

ప్రతి ఒక్క దివ్యాంగుడికి ప్రత్యేకమైన గుర్తింపుకార్డు ఉండాలని, ప్రభుత్వం యూడీఐడీ(యూనిక్ డిజేబుల్ ఐడీ)ని అమల్లోకి తీసుకొచ్చిందని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యూనిక్ డిజేబుల్ ఐడీ అంశంపై ఎంపీడీవోలు, మీసేవ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క దివ్యాంగుడికి గుర్తింపుకార్డు ఉండాలని, అమల్లోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. యూడీఐడీ కార్డు కోసం దివ్యాంగులు ఆన్‌లైన్ (www,swavlambancard,gov.in) వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్లో దరఖాస్తు చేసి లాగిన్ చేసుకున్న తర్వాత స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా, వైద్యులు అసెస్మెంట్ చేయడానికి తేదీ నిర్ధారించడం జరుగుతుందన్నారు. వైద్యుల అసెస్మెంట్ పూర్తయిన తర్వాత దివ్యాంగులకు యూడీఐడీ కార్డు పోస్ట్ ద్వారా ఇంటికి వస్తుందని చెప్పారు.

నిర్మాణ పనులను పూర్తి చేయాలి..

జిల్లాలోని వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఈడబ్ల్యూ ఐడీసీ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఈడబ్ల్యూ ఐడీసీ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ ఫండ్స్ కింద పంచాయతీరాజ్ శాఖకు కేటాయించిన 44 పాఠశాలల్లో, ఈడబ్ల్యూడీ సిటీ కేటాయించిన 20 అంగన్‌వాడీ భవనాల్లో, ఆర్‌అండ్‌బీకి కేటాయించిన నాలుగు అంగన్‌వాడీ భవనాల్లో మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖల పరిధిలో ఎఫ్‌డీఆర్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్ల పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

కలెక్టర్ జన్మదిన వేడుకలు..

కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలను వివిధ శాఖల అధికారులు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేస్తున్న హెచ్ఎం

గద్వాల రూరల్, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం ఇమ్మానేయులు శుక్రవారం తెలిపారు. ఈనెల 13న ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ అండర్-18 విభాగంలో జావలింగ్ త్రో, అండర్-16 విభాగంలో ధర్మ, కె.రవి 400మీటర్ల పరుగుపందెంలో ప్రతిభ కనబరిచారన్నారు. ఈనెల 23న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హెచ్ఎం అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు బీసన్న, హైమావతి, ఉపాధ్యాయులు రేణుకాదేవి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కవితా దినోత్సవం

వనపర్తి టౌన్, మార్చి 21 : సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ కవిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం 20 మంది కవులను సన్మానించారు. కార్యక్రమంలో కవులు జనజ్వాల, శివరాజలింగం, చంద్రశేఖర్, వెంకటయ్య, సత్తార్, బాబుగౌడ్, నరేశ్‌కుమార్, తిరుమలేశ్, వీరాచారి, బుచ్చిబాబు, నారాయణరెడ్డి, శివలింగం, అనంతప్ప, రాములు, రాంరెడ్డి, స్వామి తదితరులు ఉన్నారు.

చెన్నారంలో బండలాగుడు పోటీలు

గోపాల్‌పేట, మార్చి 21 : ఏదుల మండలంలోని చెన్నారంలో ఈదమ్మ జాతర సందర్భంగా శుక్రవారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. 6 జతల వృషభరాజాలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద బండ మొదటి బహుమతి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి రూ.50వేలు, రెండో బహుమతి ఏదులకు చెందిన సుఖేందర్‌రెడ్డి రూ.45వేలు, చిన్నబండ విజేతలకు ప్రథమ బహుమతి పొల్కెపహాడ్‌కు చెందిన సత్యశీలారెడ్డి రూ.35వేలు, రెండో బహుమతి చీర్కపల్లికి చెందిన గోవర్ధన్‌రెడ్డి రూ.30వేలు, మూడో బహుమతి చెన్నారానికి చెందిన నారాయణరెడ్డి రూ.25వేలు గెలుపొందారన్నారు. అలాగే వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించినట్లు తెలిపారు.

ఆస్తిపన్ను చెల్లించాలి

అయిజ, మార్చి 21 : పట్టణ ప్రజలు ఆస్తిపన్ను, నల్లాబిల్లులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సైదయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో కమిషనర్ పర్యటించి ఆస్తిపన్ను వసూలు చేశారు.

ప్రజల హక్కుల కోసం పోరాటం

వనపర్తి టౌన్, మార్చి 21 : ప్రజా పోరాటాలతో ప్రజల గుండెల్లో సీపీఐ స్థానం సంపాదించుకున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీపీఐ ఆవిర్భవించి 2004 డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాల్లోకి అడుగు పెట్టిందని, స్వాతంత్రం కోసం, నిజాం పాలన నుంచి తెలంగాణ ప్రజల విముక్తి కోసం, ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, రమేశ్, గోపాలకృష్ణ, పృథ్వీనాథ్, వంశీ, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ దుర్మరణం

పెబ్బేరు, మార్చి 21 : ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు అదే బస్సు కింద పడి ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన శుక్రవారం పెబ్బేరులో చోటుచేసుకున్నది. ఎస్సై హరిప్రసాదరెడ్డి కథనం ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిల్లకు చెందిన రేషన్ డీలర్ హన్మంతు(60) కోదాడ నుంచి కర్నూల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు జారి బస్సు టైర్ల కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి దవఖానకు తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నూతన అధ్యాపకులకు సన్మానం

వనపర్తి టౌన్, మార్చి 21 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ ద్వారా ఎంపికై జిల్లాకు వచ్చిన 39మంది నూతన అధ్యాపకులను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగతం పలికి శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ తదితరులు ఉన్నారు.

మానసిక రోగులపై జాగ్రత్తగా వ్యవహరించాలి

గద్వాల టౌన్, మార్చి 21 : మానసిక రోగులపై జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ గంటా కవిత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జనరల్ దవాఖానలో శుక్రవారం మానసిక ఆరోగ్యం-న్యాయపరమైన సమస్యలపై రోగులకు, వైద్యాధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానసిక రోగులు, బుద్ధి మాంద్యం ఉన్న వారు న్యాయపరమైన సేవలు, హక్కులు పొందలేకపోతున్నారన్నారు. స్వతహాగా నిర్ణయం తీసుకునే స్థితిలో వారు ఉండరన్నారు. న్యాయపరమైన సేవలు అందించేందుకు లీగల్ సర్వీసెస్ యూనిట్‌మనోన్యాయ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సిద్దప్ప, ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యాకిరణ్మయి, డాక్టర్ నృశాలి, ఎన్సీడీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్యాంసుందర్, మానసిక ఆరోగ్య నిపుణులు ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి గంటా కవిత

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

రైతుల సమస్యలు తెలుసుకుంటున్న కృష్ణయ్య

మదనాపురం, మార్చి 21 : ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి కొన్నూరులోని బుడగ జంగాల కాలనీలో ఆయన పర్యటించారు. కాలనీ వాసులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మోసపూరిత మాటలతో ప్రజలను నమ్మించి మోసం చేశారని, ప్రజల కనీస అవసరాలు తీర్చలేని అసమర్థత ప్రభుత్వమని మండిపడ్డారు. కొన్నూరు బుడగ జంగాల కాలనీలో 20రోజులుగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణమే స్పందించి తాగునీటి ఎద్దడిని నివారించాలని, లేదంటే సోమవారం కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్తామన్నారు. అదేవిధంగా రామన్‌పాడు శివారులోని ఎర్రగట్టు ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో రైతుల పొలాలకు వెళ్లే దారిని మూసివేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు మాసన్న, చాంద్‌పాషా, మనోజ్‌కుమార్, రవికుమార్, వెంకటయ్య, గోవర్ధన్‌రెడ్డి, పెంటయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఫిర్యాదులపై విచారణ

అమరచింత, మార్చి 21 : కులం పేరుతో దూషించారని ఇరువర్గాలు మూడు రోజుల కిందట ఒకరిపై ఒకరు అమరచింత పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసుకోవడంతో శుక్రవారం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు విచారణ నిర్వహించారు. ఆయన వెంట ఆత్మకూరు సీఐ శివకుమార్, ఎస్సై సురేశ్ ఉన్నారు.

అదపుతప్పి ఆటో బోల్తా

అయిజ, మార్చి 21 : పట్టణ సమీపంలోని స్వయంభూ కట్టకింద తిమ్మప్పస్వామి సమీపంలోని గద్వాల రోడ్డులో ఆటో అదపుతప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డారు.

మండలంలోని భూంపురానికి చెందిన శంకర్ వేరుశనగ బస్తాలను ఆటోలో గద్వాల వ్యవసాయ మార్కెట్‌కు తరలిస్తున్నాడు. గద్వాల రోడ్డు గుంతలమయంగా మారడంతో ఆటో బోల్తా పడింది. ప్రయాణికులు, స్థానికులు గమనించి శంకర్‌ను సరక్షితంగా బయటకు తీశారు.

మహిళల భద్రత కోసమే షీ టీం

గద్వాల అర్బన్, మార్చి 21 : మహిళలు వేధింపులకు గురైతే తక్షణమే 8712670312 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని డీఎస్పీ మొగిలయ్య సూచించారు. శుక్రవారం గద్వాల మండలం గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో బాలికలకు షీ టీం సేవలపై అవగాహన కల్పించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

అలంపూర్ చౌరస్తా, మార్చి 21 : ఉండవల్లి మండలంలోని పుల్లూరుకు చెందిన మద్దిలేటికి రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పుల్లూరు మాజీ సర్పంచ్ పరమేశ్వర్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రఘురెడ్డి, మధు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

పాన్‌గల్, మార్చి 21 : మండలంలోని కేతేపల్లికి చెందిన బిచ్చమ్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఎల్‌వోసీ చెక్కును శుక్రవారం నాయకుడు విష్ణు బాధిత మహిళకు అందజేశారు.

బూటకపు హామీలతో మొండిచేయి

- మత్స్యకారుల సంఘం జిల్లా చైర్మన్ గోపాల్

ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌లో మత్స్యకారులు

వనపర్తి టౌన్ : అరెస్టయిన మత్స్యకార నాయకులు

అలంపూర్ చౌరస్తా, మార్చి 21 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యి 17నెలలు గడుస్తున్నా మత్స్యకారుల కుటుంబాలకు ఎలాంటి హామీలు అమలు చేయకుండా నట్టేట ముంచిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని మత్స్యకారుల సంఘం జిల్లా చైర్మన్ గోపాల్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండటంతో పోలీసులు ముందస్తుగా మత్స్యకారులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ సభలో మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని, బీసీ-డీ నుంచి బీసీ-ఏ గా మారుస్తామని బూటకపు హామీలిచ్చి మత్స్యకారుల కుటుంబాలకు మొండిచేయి చూపారని మండిపడ్డారు. 2025-26 బడ్జెట్ సమావేశాల్లో ముదిరాజ్, మత్స్యకారులకు ఒక్కరూపాయి కూడా కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కేసీఆర్ సర్కారులో ముదిరాజ్, మత్స్యకారుల కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఏటా రూ.90కోట్ల నిధులు మంజూరు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం రూ.40కోట్లు మంజూరు చేసి అందులో రూ.19కోట్లు మాత్రమే 50శాతం సబ్సిడీ కింద ఇవ్వడం వల్ల రాష్ట్రంలోని 65లక్షల జనాభా ఉన్న మత్స్యకారులకు చేపపిల్లల పంపిణీ లేక ఆర్థికంగా నష్టపోయారన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

అరెస్టు చేసిన పోలీసులు..

వడ్డేపల్లి, మార్చి 21 : మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, ఇతర నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి శాంతినగర్, ఉండవెల్లి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. కార్యక్రమంలో మాదన్న, ఖాసీం, ఆంజనేయులు, ఈరన్న, భాస్కర్, అంజి పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?

వనపర్తి టౌన్, మార్చి 21 : అరెస్ట్‌లతో ఉద్యమాన్ని అణచలేరని మత్స్యకారుల సంఘం నాయకుడు బాల రాజు అన్నారు. శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా మత్స్య సంఘం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో నాగేంద్రం, సంఘం నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **SYED WAHED ALI QURESHI** S/o **SYED AHMED ALI QURESHI**, Passport No: **R0632867**, R/o: 1-10-59, Shashab Gutta, Mahabub Nagar - 509001, changed my name as **SYED ANWAR**.
NT-MBNR

CHANGE OF NAME
★ I, **ABDUL SALEEM** S/o **ABDUL KAREEM,** Passport No: **M 6260811,** R/o : 5-4-85/7/D/4, Tayyab Nagar, Mahabub Nagar - 509001. changed my name as **ABDUL KALEEM.**
NT-MBNR

WANTED
★**త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE
★**DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్** కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ।। 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

యంత్రాలు, పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల, మార్చి 21 : కేంద్రప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం కింద రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలను అందిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియానాయక్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకోసం చిన్న, సన్నకారు మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లాకు రూ.56.88లక్ష